నేటి దినపత్రిక
18వ
# సూర్య
www.suryaa.com
ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా
మంగళవారం,7 జనవరి 2025 8 పేజీలు

## లోకేష్‌తో 'దేశం' నేత కొవ్వలి నాయుడు భేటీ



**భీమవరం/నరసాపురం,మేజర్‌న్యూస్:** ఉండి నియోజకవర్గంలో ప్రముఖ వ్యాపార వేత్త రతన్ నావెల్ టాటా విగ్రహ ఆవిష్కరణకు విచ్చేసిన రాష్ట్ర ఐటి విద్యా శాఖ మంత్రి నారా లోకేష్‌ను తెలుగు దేశంపార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కొవ్వలి యతి రాజ రామ్మోహన్ నాయుడు సోమవారంమర్యాదపూర్వకంగా కలిశారు. భీమవరం నియోజక వర్గంలోని కేంద్ర మంత్రి నరసాపురం పార్లమెంట్ సభ్యులు భూపతిరాజు శ్రీనివాస వర్మని,కుటుంబ సభ్యులను లోకేష్ కలిసి పరామర్శించారు. అనంతరం కేంద్ర మంత్రి ఇంటిదగ్గర ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్న నారా లోకేష్ పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

### రాజకీయాలకు అతీతంగా

# విద్యాభివృద్ధే లక్ష్యం

**-చాగంటి సలహాలతో నైతిక విలువలపై పాఠ్యాంశాలు - ఉండి అభివృద్ధికి రఘురామ చేస్తున్న కృషి భేష్ : మంత్రి లోకేష్**









**భీమవరం,సూర్యబ్యూరో :** విద్యార్థులు భవిష్యత్ మార్గ నిర్దేశకులు అని,పాఠశాల విద్య నుండే ఉన్నతంగా చదివి మంచి భవిష్యత్తుకు ఏర్పరచుకోవాలని రాష్ట్ర ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఎలక్ట్రానిక్స్, కమ్యూ నికేషన్స్, మానవ వనరుల అభివృద్ధి శాఖల మంత్రి నారా లోకేష్ స్పష్టం చేశారు. సోమవారం ఉండి నియోజకవర్గంలో పలుఅభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించి, శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్‌మాట్లాడుతూవిద్యను రాజకీయాల కు అతీతంగా ఉంచేందుకే విద్యార్థులకు స్ఫూర్తి కలిగించేలా మనచరిత్రను,సంస్కృతిని గుర్తు చేసేలా విద్యారంగంలో విశేష సేవలందించిన వ్యక్తుల పేర్లనుప్రభుత్వ పథకాలకు పెట్టి,వాటిని సమర్థవంతంగా ముందుకు తీసుకెళుతున్నామని పేర్కొన్నారు. 108 ఏళ్ల చరిత్ర కలిగి ఇటీవల ఆధునీకరించినఉండి జెడ్పి హైస్కూల్ భవనంతో పాటు బ్యాడ్మింటన్, టెన్నిస్ కోర్టులను మంత్రి లోకేష్ ప్రారంభించారు. హైస్కూలు నుంచి గ్రామంలోకి రూ.18లక్షలతో నిర్మించిన సిసి రోడ్డును ప్రారంభించారు.అనంతరం ఉండి హైస్కూలు నుంచి పెదఅమిరంలో దివంగత రతన్ టాటావిగ్రహాన్ని ఆవిష్కరించారు. తర్వాత రతన్ టాటా మార్గ్‌గా

- తరువాయి 2లో..



## ఏలూరు జిల్లాలో 16,37,555 ఓటర్లు

- పురుష ఓటర్లు 7,99,283 మంది, మహిళా ఓటర్లు 8,38,146 మంది
- థర్డ్ జెండర్ ఓటర్లు 126.. వీరుకాక 678 మంది సర్వీసు ఓటర్లు

**ఏలూరు,మేజర్‌న్యూస్ :** భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రత్యేక సంక్షిప్త సవరణ 2025 షెడ్యూల్ ప్రకారం ఏలూరు జిల్లాకు సంబంధించిన తుది ఓటర్ల జాబితాను సోమవారం స్థానిక కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి విడుదల చేశారు. నియోజకవర్గం వారీగా మొత్తం ఓటర్లు, సర్వీసు ఓటర్ల వివరాలను అందులో పొందుపర్చారు. జిల్లాలో 16,37,555 మంది ఓటర్లు ఉన్నారన్నారు. ఇందులో పురుష ఓటర్లు 7,99,283

- తరువాయి 2లో..



## ఆప్కాబ్ చైర్మన్‌గా గన్ని వీరాంజనేయులు

**భీమడోలు,మేజర్‌న్యూస్:** ఉంగుటూరు మాజీ శాసన సభ్యులు,ఏలూరు జిల్లా టిడిపి అధ్యక్షులు గన్ని వీరాంజనేయులును ఆప్కాబ్ చైర్మన్‌గా నియమించి నట్లు సమాచారం. ఉండి,భీమవరంలలో సోమవారం జరిగిన కార్యక్రమాలకు హాజరైన మంత్రి నారా లోకేష్ పర్యటనలో పాల్గొన్న గన్ని వీరాంజనేయులుకు ఆప్కాబ్ చైర్మన్‌గా ప్రభుత్వం నియమించినట్లు సమాచారం అందింది. ఈ విషయం జిల్లా వ్యాప్తంగా పార్టీ శ్రేణులకు తెలిసింది.దీనితో టీడీపీలో హర్షాతిరేఖాలు వ్యక్తమయ్యాయి. వీరాంజనేయులును జీలుగుమిల్లి తదితర ప్రాంతాల నుండి వచ్చిన కార్యకర్తలు పలువురు అభినందనలు తెలిపారు. భీమడోలులోని

- తరువాయి 2లో..

### అనునిత్యం ప్రజలకు

# అందుబాటులో ఉండండి

- పార్టీలో సంస్థాగత మార్పులు - నెలరోజుల్లో నామినేటెడ్ పోస్టులన్నీ భర్తీ
- రఘురామ ఇంట్లో కార్యకర్తలతో మంత్రి నారా లోకేష్
- కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ గృహాన్ని సందర్శించిన యువనేత







**భీమవరం,మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందించాలని రాష్ట్ర విద్య, ఐటి,ఎలక్ట్రానిక్స్‌శాఖలమంత్రినారాలోకేష్ పేర్కొన్నారు. ఉండి నియోజకవర్గ పర్యటనలో భాగంగా అమిరంలోని శాసనసభ డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణం రాజు నివాసాన్ని మంత్రి లోకేష్ సోమవారం మధ్యాహ్నం సందర్శించారు.ఈ సందర్భంగా అక్కడకు వచ్చిన పార్టీ కార్యకర్తలతో లోకేష్ మాట్లాడుతూ నాయకుల పర్యటనల్లో ఎటువంటి హంగు,ఆర్భాటాలు వద్దు,అహంకారం ,విచ్చలవిడితనం ప్రజలు అంగీక రించరు. జగన్ హయంలో జరిగిన విధ్వంసం వలన రాష్ట్రానికి తీవ్ర నష్టం కలిగింది. నెలకి రూ.4వేల కోట్లలోటు బడ్జెట్‌తో రాష్ట్రంనడుస్తుంది. ఎన్ని ఇబ్బందులు ఉన్నా పెన్షన్ ఒకేసారి వెయ్యి రూపాయిలు పెంచాం, దేశంలో అత్యధిక పెన్షన్ ఇస్తున్నది మనమే. అధికారంలోకి

- తరువాయి 2లో..



## ప.గో. జిల్లాలో ఓటర్ల సంఖ్య 14,70,852

**- మహిళా ఓటర్ల సంఖ్యే అధికం**

**భీమవరం,మేజర్‌న్యూస్:** ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ -2025 ప్రక్రియ అనంతరం ఓటర్ల తుది జాబితాను జిల్లాకలెక్టర్ చదలవాడ నాగరాణి ప్రకటించారు. భారత ఎన్నికల సంఘము ఆదేశాల మేరకు ప్రత్యేక సంక్షిప్త సవరణ-2025 షెడ్యూల్ ప్రకారం తుది ఓటర్ల జాబితాను జనవరి 6,2025న అన్ని పోలింగ్ కేంద్రాలలో,

- తరువాయి 2లో..

# రాజకీయాలకు అతీతంగా విద్యాభివృద్ధే లక్ష్యం

**మొదటిపేజి తరువాయి**

నామకరణం చేసిన భీమవరం – ఉండి రోడ్డు విస్తరణ పనులకు శంకుస్థాపన చేశారు. సాగి ప్రసాదరాజు సౌజన్యంతో 35లక్షలతో వాటర్ ప్లాంట్ ను మంత్రి లోకేష్ వేదికపై నుంచి వర్చువల్ గా ప్రారంభించారు. ఈ సందర్భంగా చిన అమిరంలోని ఎస్ఆర్ కెఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటుచేసిన సభలో మంత్రి లోకేష్ మాట్లాడుతూ 108ఏళ్ల చరిత్ర కలిగిన ఈ స్కూలు ప్రారంభోత్సవానికి రావడం నా అదృష్టంగా భావిస్తున్నా. మనసున్న మహారాజు పీవీజీ రాజు విద్యాభివృద్ధి కోసం ఎన్నో సేవా కార్యక్రమాలు చేసారన్నారు. ఆయన ఆస్తులు దానం చేసి ఎన్నో స్కూల్స్ ఏర్పాటు చేసారన్నారు. మంగళగిరిలో 1985తర్వాత టిడిపి గెలవలేదు. 2019లో5,300ఓట్లతోఓడిపోయా,అయిదేళ్లు నియోజక వర్గానికి వదలకుండా కష్టపడ్డా,ప్రజల ఆశీస్సులతో 91వేల మెజారిటీతో గెలిచాను. దేవుడు ఒక్కొకరికి ఒక్కో రకమైన పరీక్ష పెడతాడు. పరీక్షను జయించే శక్తిమనకు ఇస్తాడు. సంకల్పంతో పనిచేస్తే ఏదైనా సాధించగలం. నమ్ముకున్న సిద్ధాంతాలకు కట్టుబడి జీవన ప్రయాణం చేయాలన్నారు.

**– దేశాభివృద్ధిలో రతన్ టాటా కీలకపాత్ర** – ఒక వ్యాపార వేత్తగా ఉండి కంట్రీ ఫస్ట్ అనే నినాదానికి కట్టుబడి చివరి వరకు పనిచేసిన వారు రతన్ టాటా. భారతీయ కంపెనీల సమర్థను ప్రపంచానికి చాటిన గొప్ప పారిశ్రామిక వేత్త, విజనరీ రతన్ టాటా. అహర్నిశలు దేశం గురించి ఆలోచించిన రతన్ టాటా విగ్రహం పెట్టిన రఘురామ కృష్ణంరాజుకు అభినందనలు అని నారా లోకేష్ అన్నారు.

**– అవిశ్రాంత పోరాట యోధుడు రఘురామ** – ఉండి నియోజకవర్గం నా గుండెల్లో ఉంటుంది. ఇక్కడి ప్రజలు చూపించే ప్రేమ నేను అప్పటికీ మర్చిపోలేను.మనఫైర్ బ్రాండ్ ట్రిపుల్. ఆర్ అంటే రియల్ , రెస్పాన్సిబుల్, రెబల్. ఐదేళ్లు ఎలా పోరాడారో చూసారు కదా. రాజద్రోహం కేసు పెట్టి కొట్టినా వెనక్కి తగ్గలేదు. ఎమ్మెల్యే అయ్యాను, డిప్యూటీ స్పీకర్ అయ్యాను అని ఆర్.ఆర్.ఆర్ రిలాక్స్ కాలేదు. కొన్ని సందర్భాల్లో నేను రఘురామతో విభేదించాను. చంద్రబాబు అరెస్టు సమయంలో నాకు ట్రిపుల్ ఆర్ అండగా నిలబడ్డారు. రాజద్రోహం కేసుపెట్టి కొట్టినా వెనకడుగు వేయలేదు. కలెక్టర్ అధారిటీగా ఉండి డెవలప్మెంట్ ఫండ్ ఏర్పాటు చేసారు. రఘురామ ,ఆయన మిత్రులు చేస్తున్న అభివృద్ధి పనులు గురించి తెలుసుకున్న తరువాత ఆశ్చర్యానికి గురయ్యాను. సుమారుగా రూ.10 కోట్లు అభివృద్ధి పనులు కోసం ఆయన, ఆయన ఫ్రెండ్స్ ఖర్చు చేసారు. నియోజకవర్గ అభివృద్ధి డిప్యూటీ స్పీకర్ రఘురామ చేస్తున్న కృషిని మంత్రి లోకేష్ అభినందించారు. రఘురామరాజుగారు చేసిన అభివృద్ధి చూశాక మంగళగిరి ఉండితో పోటీపడాలని భావిస్తున్నా. ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రి భూపతిరాజు శ్రీనివాస శర్మ, శాసనసభ డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు,రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి డాక్టరు నిమ్మల రామానాయుడు, పశ్చిమగోదావరి జిల్లా కలెక్టర్ సి.నాగరాణి, జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ అద్నాన్ నయీం అస్మి, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ గంట పద్మశ్రీ,జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి, రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ పులపర్తి రామాంజనేయులు, రాష్ట్ర ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామరాజు, ఏపీ ఎస్ సిపిసి చైర్ పర్సన్ పీతల సుజాత, శాసనసభ్యులు కామినేని శ్రీనివాస్,మద్దిపాటి వెంకట్రాజు,సొంగ రోషన్ కుమార్,బడేటి రాధాకృష్ణ (చంటి), ఎం.ధర్మరాజు, భీమవరం ఆర్డీవో ప్రవీణ్ కుమార్ రెడ్డి,మాజీ శాసనమండలి సభ్యులు అంగర రామ్మోహన్, మాజీ శాసన సభ్యులు గన్ని వీరాంజనేయులు, సర్పంచ్ కె.సౌజన్య,స్కూల్ ఎడ్యుకేషన్ రీజనల్ జాయిన్ డైరెక్టర్ నాగమణి, డీఈవో ఇ.నారాయణ, పాఠశాల ప్రధానో పాధ్యాయురాలు వై.రామలక్ష్మి, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉండండి

**మొదటిపేజి తరువాయి**

వచ్చిన ఆరునెలల్లోనే అన్న క్యాంటీన్లు తెరిచాం,ఉచిత గ్యాస్ సిలిండర్లు అందిస్తున్నాం.ఇచ్చిన ప్రతిహామీ క్రమ పద్ధతిలో అమలుకు కృషిచేస్తున్నాం. మనల్ని ప్రశ్నించే హక్కు జగన్‌కు లేదు. సిపిఎస్ రద్దు చేస్తానని జగన్ హ్యాండ్ ఇచ్చాడు,సంపూర్ణ మద్యపాన నిషేదం అని చెప్పి జె–బ్రాండ్లతో దోచుకున్నారు, తన పాలనా కాలంలో అమ్మ ఒడి మూడు ఏళ్లు మాత్రమే ఇచ్చాడు. ఇవన్నీ మనం ప్రజలకు వివరించాలి. సంక్షేమ కార్యక్రమాలు అమలు, పెన్షన్ పంపిణీ లో కార్యకర్తలు భాగస్వామ్యం అవ్వాలి.

**–టిడిలోనే కార్యకర్తలకు పెద్దపీట** – కార్యకర్తలు టిడిపి ఇచ్చే ప్రాధాన్యత ఇతర ఏపార్టీ ఇవ్వదు.అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసాం. ఈసారి కార్యకర్తలు ఆర్థికంగా నిలదొక్కుకునే లా సాయం అందిస్తాం. కార్యకర్తల ఆరోగ్యం కోసం కూడాఒకకార్యక్రమం రూపొందిస్తున్నాం. కార్యకర్తల పిల్లల ఉద్యోగాల కోసం కూడా పార్టీ కార్యాలయం ద్వారాసాయం అందించేలా ఒకకార్యక్రమం రూపొందిస్తున్నాం. గతఐదేళ్లలో చట్టాన్ని అతిక్రమించి అరాచకాలు చేసిన ఏ ఒక్కరినీ వదిలిపెట్టం. మరో నెల రోజుల్లో అన్ని నామినేటెడ్ పోస్టులు భర్తీ చేస్తాం. రఘురామ నివాసం నుంచి భీమవరంలోని కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ గృహాన్ని మంత్రి లోకేష్ సందర్శించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి ఇంటి దగ్గర 3 పార్టీల కార్యకర్తలతో సమావేశమయ్యారు. రాష్ట్రంలో గత అరాచక పాలన అంతమొందించేందుకు అన్ కండిషనల్ గా ఎన్డీయే కి మద్దతు పలికాం.అందుకే రాష్ట్ర అభివృద్ధికి కేంద్రం కూడా సహకరిస్తుంది అన్నారు.ఈ సమావేశంలో శాసనసభ డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు,ఎమ్మెల్యేలు పులివర్తి రామాంజనేయులు (భీమవరం), కామినేని శ్రీనివాస్ (కైకలూరు) తదితరులు పాల్గొన్నారు.

# కానిస్టేబుల్ అభ్యర్థులకు దేహ దారుఢ్య పరీక్షలు





**ఏలూరు,మేజర్ న్యూస్:** జిల్లా పోలీస్ కానిస్టేబుల్ దేహ ధారుఢ్య పరీక్షలు సోమవారం ఏలూరు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం, పోలీస్ పెరేడ్ గ్రౌండ్ జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివ కిషోర్ పర్యవేక్షణలో ప్రారంభం అయ్యాయి. మహిళా దేహ ధారుఢ్య పరీక్షల నిర్వహణ సాంకేతిక పరిజ్ఞానం, సీ.సీ.టీవీ పర్యవేక్షణ, డ్రోన్ కెమేరాలు ద్వారా పారదర్శకత ,నిష్పక్ష పాతంగా దేహ ధారుఢ్య నిర్వహణ చేస్తున్న పోలీసు అధికారులు. ఎపిఎస్ఎల్‌పిఆర్‌బి వారు 600మందికి హాల్ టికెట్ ఇవ్వగా 396 మంది అభ్యర్థులు హాజరయ్యారు.వారిలో 253 మంది అభ్యర్థులు క్వాలిఫై అయ్యారు. దేహ ధారుఢ్య పరీక్షలను ఎపిఎస్ఎల్‌పిఆర్‌బి వారి నిబంధనల ప్రకారం నిర్వహించారు. పురుష అభ్యర్థుల పోటీ పరీక్షల కోసం అన్ని సదుపాయాలు ఏర్పాటు చేసినట్లు, ఏ.బి.ఓ. ఎస్.టి కమ్యూనిటీ సర్టిఫికెట్లను దేహ దారుఢ్య పరీక్షలకు హాజరవ్వె అభ్యర్థులు తప్పనిసరిగా తీసుకురావలెను, అభ్యర్థులు వారి అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్లను దేహ దారుఢ్య పరీక్షలకు హాజరయ్యే వారు తప్పనిసరిగా తీసుకురావలెను, ఆప్పిల్ చేసుకున్నటు వంటి అభ్యర్థులు ఈ నెల 9వ తేదీ నిర్వహించే దేహ దారుఢ్య పరీక్షలకు హాజరు కాగలరని జిల్లా ఎస్పీ తెలిపారు.

# ఏలూరు జిల్లాలో 16,37,555 ఓటర్లు

**మొదటిపేజి తరువాయి**

మంది, మహిళా ఓటర్లు 8,38,146 మంది, థర్డ్ జెండర్ ఓటర్లు 126 మంది ఉన్నారన్నారు.వీరుగాక 678 మంది సర్వీసు ఓటర్లుగా నమోదైవున్నారన్నారు. జిల్లాలోని ఉంగుటూరు నియోజకవర్గంలో 1,01,586 మంది పురుష ఓటర్లు, 1,04,914 మంది మహిళా ఓటర్లు, 06 మంది థర్డ్ జెండర్ ఓటర్లు కలిపి మొత్తం 2,06,506 మంది ఓటర్లు ఉన్నారన్నారు. మరో 193 మంది సర్వీసు ఓటర్లుగా ఉన్నారు. దెందులూరు నియోజకవర్గంలో 1,09,181 మంది పురుష ఓటర్లు, 1,15,318 మంది మహిళా ఓటర్లు, 08 మంది థర్డ్ జెండర్ ఓటర్లు కలిపి మొత్తం 2,24,507 మంది ఓటర్లు ఉన్నారన్నారు. మరో 101 మంది సర్వీసు ఓటర్లుగా ఉన్నారు. ఏలూరు నియోజకవర్గంలో 1,12,032 మంది పురుష ఓటర్లు, 1,22,447 మంది మహిళా ఓటర్లు, 47 మంది థర్డ్ జెండర్ ఓటర్లు కలిపి మొత్తం 2,34,526 మంది ఓటర్లు ఉన్నారన్నారు. మరో 115 మంది సర్వీసు ఓటర్లుగా ఉన్నారు. పోలవరం(ఎస్టీ) నియోజకవర్గంలో 1,22,961 మంది పురుష ఓటర్లు, 1,31,381 మంది మహిళా ఓటర్లు, 09 మంది థర్డ్ జెండర్ ఓటర్లు కలిపి మొత్తం 2,54,351 మంది ఓటర్లు ఉన్నారన్నారు. మరో 68 మంది సర్వీసు ఓటర్లుగా ఉన్నారు. చింతలపూడి(ఎస్సీ) నియోజకవర్గంలో 1,34,171 మంది పురుష ఓటర్లు, 1,38,705 మంది మహిళా ఓటర్లు, 41 మంది థర్డ్ జెండర్ ఓటర్లు కలిపి మొత్తం 2,72,917 మంది ఓటర్లు ఉన్నారన్నారు. మరో 72మంది సర్వీసు ఓటర్లుగా ఉన్నారు. నూజివీడు నియోజకవర్గంలో 1,18,055 మంది పురుష ఓటర్లు, 1,20,868 మంది మహిళా ఓటర్లు, 10 మంది థర్డ్ జెండర్ ఓటర్లు కలిపి మొత్తం 2,38,933 మంది ఓటర్లు ఉన్నారన్నారు. మరో 50 మంది సర్వీసు ఓటర్లుగా ఉన్నారు. కైకలూరు నియోజకవర్గంలో 1,01,297 మంది పురుష ఓటర్లు, 1,04,513 మంది మహిళా ఓటర్లు,05 మంది థర్డ్ జెండర్ ఓటర్లు కలిపి మొత్తం 2,05,815 మంది ఓటర్లు ఉన్నారన్నారు. మరో 79 మంది సర్వీసు ఓటర్లుగా ఉన్నట్లు తెలిపారు.

# ఆప్కాబ్ చైర్మన్‌గా గన్ని వీరాంజనేయులు

**మొదటిపేజి తరువాయి**

వీరాంజనేయులు క్యాంపు కార్యాలయంలో పార్టీ శ్రేణులు ఆనందోత్సాహాలు వ్యక్తం చేశారు. స్వీట్లు పంచారు. వీరాంజనేయులుకు స్వీట్ తినిపించి, భుజాలకి ఎత్తుకొని తమ హర్షాన్ని వ్యక్తం చేశారు. కాగా ఎమ్మెల్యే సీటు జనసేనకు కేటాయించిన నేపథ్యంలో ఇప్పటికే ఆయనకు పదవి లభించడం జాప్యం అయిందని పార్టీ శ్రేణులు భావిస్తున్న తరుణంలో గన్ని వీరాంజనేయులు కు రాష్ట్రస్థాయి పదవి రావడం పట్ల అటు ఉంగుటూరు నియోజకవర్గంలోనూ, ఇటు ఏలూరు జిల్లాలోనూ, కూటమి శ్రేణుల్లో ను హర్షాతి రేఖాలు వ్యక్తమవుతున్నాయి.

# ప.గో. జిల్లాలో ఓటర్ల సంఖ్య 14,70,852

**మొదటిపేజి తరువాయి**

ఎలెక్టోరల్ అధికారి/సహాయఎలెక్టోరల్అధికారి కార్యాలయము లలో, పశ్చిమగోదావరి కలెక్టర్ కార్యాలయం నందు ప్రచురణ చేయడమైనదన్నారు.తుది జాబితా ప్రచురణ జనవరి 6 నాటికి జిల్లాలోని మొత్తం 1,461 పోలింగ్ స్టేషన్ల పరిధిలో ప్రస్తుతం 14,70,852 మంది ఓటర్లుఉన్నారన్నారు. వీరిలోపురుషఓటర్లు 7,20,597 కాగా, మహిళలు 7,50,179, థర్డ్‌జెండర్ 76 మంది ఉన్నారు. గత ఏడాది అక్టోబరు 29న ప్రచురించిన ముసాయిదా జాబితాలో 14,71,189 మంది ఉండగా, సవరణల అనంతరం తుది జాబితా నాటికి సుమారు 337 మంది ఓటర్లు తగ్గడం జరిగింది. అత్యధికంగా భీమవరం నియోజకవర్గంలో 2,52,255 మంది ఓటర్లు ఉండగా, అతి తక్కువగా నరసాపురం నియోజకవర్గంలో 1,70,683 మంది ఉన్నారు. అలాగే సర్వీస్ ఓటర్లు జిల్లాలో మొత్తం 888 మంది ఉండగా వారిలో 868 మంది పురుషులు, 20 మంది స్త్రీలు ఉన్నారు. ఎప్పటిలాగే జిల్లాలో పురుషుల కంటే మహిళా ఓటర్లే అధిక సంఖ్యలో ఉండటం విశేషం.

# చెరువుల లీజు డబ్బులు చెల్లించేంత వరకు నిరసన : లంక గ్రామస్తుల వెల్లడి



**పెదవేగి,మేజర్ న్యూస్ :** దెందులూరు మాజీ ఎమ్మెల్యే కొట్టారు అబ్బయ్య చౌదరి చెరువుల లీజు డబ్బులను తక్షణమే చెల్లించాలని లంక గ్రామాల ప్రజలు చేస్తున్న ఆందోళన కొనసాగుతూనే ఉంది. పెదవేగి మండలం కొండలరావు పాలెం గ్రామంలోని కొటారు అబ్బాయి చౌదరి ఇంటి వద్ద లంక గ్రామాల ప్రజలు సోమవారం కూడా నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2019వ సంవత్సరం నుండి 2024వ సంవత్సరం వరకు శ్రీ పర్రు, కోమటి లంక గ్రామాల వారికి అబ్బయ్య చౌదరి ఇవ్వవలసిన లీజు డబ్బులను తక్షణమే చెల్లించాలని, లేనియెడల వారి ఇంటి వద్ద తమ నిరసనను కొనసాగిస్తూనే ఉంటామని వారు అన్నారు. చాలా రోజుల నుండి మా డబ్బుల విషయమై మేము వారి ఇంటి వద్ద నిరసన చేపడుతున్నప్పటికీ వారి నుండి ఎటువంటి స్పందన లేదని మాజీ ఎమ్మెల్యే మా వద్దకు వచ్చి సమాధానం చెప్పాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో నేతల రవి,సైదు సత్యనారాయణ, ఘంటసాల శ్రీహరి, హరిబాబు, పెద్దిరాజు, ముంగర వెంకటేశ్వరరావు, గంగాధర రావు, మనీంద్ర రావు తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ శాఖ విద్యార్థులకు రైతుల సహకారం ఎంతో ముఖ్యం



పెదవేగి,మేజర్ న్యూస్ : వ్యవసాయ శాఖ విద్యార్థులకు రైతుల సహకారం ఎంతో ముఖ్యమని ఎంఎస్ వ్యవ సాయ కళాశాల మార్కాపురం అసిస్టెంట్ ఆర్‌విఎస్ కే రెడ్డి, ఏలూరు ఏరు వాక కేంద్రం కోఆర్డినేటర్ డాక్టర్ కే పని కుమార్ తెలిపారు. సోమవారం పెదవేగి మండలం భోగాపురం గ్రామంలో ప్రకాశం జిల్లా మార్కాపురంలోని ఎన్ఎస్ వ్యవసాయ కళాశాల విద్యార్థుల రైతు సదస్సు, వ్యవసాయ ప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యవసాయ శాఖ విద్యార్థులకు చదువుతోపాటు రైతులు చేస్తున్న వ్యవసాయంపై అవగాహన కలిగి ఉండడానికి విద్యార్థులను గ్రామాలకు పంపడం జరుగుతుందని, తద్వారా రైతులు చేస్తున్న వ్యవసా యం, పండిస్తున్న పంటలపై విద్యార్థులకు అవగాహన ఏర్పడడంతోపాటు పని అనుబ ?వం కలుగుతుందని ఈ సందర్భంగా వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏలూరు ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త ఎం నాగేంద్రబాబు, పెదవేగి ఏ ఓ ప్రియాంక,పెదపాడు ఏవో ప్రదీప్ కుమార్,ప్రకృతి వ్యవసాయం సిబ్బంది పీ సరోజినీ, వ్యవసాయ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# సిపిఐ ఏలూరు జిల్లా సమితికి రూ.5వేల విరాళం



**ఏలూరు,మేజర్ న్యూస్:** సిరిపరుపు కపర్ది బండి తేజశ్రీల కుమారుడు చేతన్ మొదటి పుట్టినరోజు సందర్భంగా సిపిఐ ఏలూరు జిల్లా సమితికి 5వేల రూపాయలు విరాళం సిపిఐ జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్యకు సోమవారం కపర్ది,బండి వెంకటేశ్వరరావు అందజేశారు.

# మినీ డ్రోన్ సమ్మిట్‌ను ప్రారంభించిన జిల్లా ఎస్పీ



**ఏలూరు, మేజర్ న్యూస్ :** ఐడియా ఫార్జ్ డ్రోన్ ఫ్రాంచైజ్ మోడల్ అయిన ఫ్లైట్ ఫ్రాంచైజ్‌ని సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం లో గల సమావేశ మందిరంలో మిని డ్రోన్ సమిట్ ను ప్రారంభించిన ఏలూరు జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివ కిషోర్.జిల్లా ఎస్పీ మాట్లాడుతూ డ్రోన్ సాంకేతిక పరిజ్ఞానాన్ని భద్రత, ప్రజా భద్రతను మెరుగు పరుచుట కొరకు,ఆటోమేటెడ్ చలాన్ సిస్టమ్‌కు ఈ డ్రోన్ కెమెరాలను వినియోగించవచ్చునని తెలిపారు.ట్రాఫిక్ రద్దీ మానిటరింగ్‌ట్రాఫిక్ తగ్గింపును తగ్గించుట కొరకు,విఐపి మూవ్‌మెంట్ మేనేజ్‌మెంట్, విఐపి మార్గాలను సురక్షితంగా పర్యవేక్షించండి అన్నారు.క్రౌడ్ మేనేజ్‌మెంట్‌గుంపు భద్రతను నిర్ధారించుకొనుటకు, నేర నివారణఅనుమానాస్పద కార్యాచరణను, అనుమానితులను ట్రాక్ చేయుట కొరకు ఉపయోగించవచ్చని తెలిపారు డిజాస్టర్ రెస్పాన్స్‌నష్టాన్ని అంచనా వేయడాం తప్పిపోయిన వ్యక్తుల ఆచూకీ తెలుసుకొనుట కొరకు, సహాయక చర్యలకు అందించుట కు ప్రయోజనకరమన్నారు.రాష్ట్ర సరిహద్దు పెట్రోలింగ్‌స్మగ్లింగ్, మానవ అక్రమ రవాణాతో సహా సరిహద్దు సంఘటనలను పర్యవేక్షించడం, అడ్డుకోవడం డ్రోన్‌ను ఉపయోగించడం జరుగుతుందని ఎస్పీ వివరించారు.రాత్రి నిఘా మా హ్యూమన్ మాత్రమే డిటెక్షన్ ఫీచర్‌తో సమర్థవంతమైన రాత్రిపూట భద్రత కోసం థర్మల్ ఇమేజింగ్.ట్రాఫిక్ పార్కింగ్ మేనేజ్‌మెంట్‌పాదచారుల లేన్ నియమాలు, ట్రాఫిక్ ప్రవాహం పెద్ద సౌకర్యాలలో పార్కింగ్‌ను పర్యవేక్షించడం నియంత్రించడం ఈ డ్రోన్ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించడం జరుగుతుందని ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్ వెల్లడించారు.ఈ కార్యక్రమంలో ఏలూరు జిల్లా జాయింట్ కలెక్టర్ ధాత్రి రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే డ్రోన్ సమీట్ ను నిర్వహించినారని దానిని పురస్కరించుకొని మినీ డ్రోన్ సమ్మిట్ ని ఏలూరు జిల్లా ఎస్పీ ఏలూరులో నిర్వహించడం ఎంతో సంతోషకదాయకమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏలూరు మున్సిపాలిటీ అధారిటీ వారు ఫారెస్ట్ డిపార్ట్మెంట్ వారు ఫైర్ డిపార్ట్మెంట్ వారు రోడ్ ట్రాన్స్పోర్ట్ డిపార్ట్మెంట్ వారు, ఎస్.బి ఇన్స్పెక్టర్ మల్లేశ్వర రావు, బి అది ప్రసాద్ , ఏలూరు డిఎస్పి డి శ్రావణ్ కుమార్, జంగారెడ్డిగూడెం డిఎస్పి యు రవిచంద్ర,పోలవరం డిఎస్పి ఎం వెంకటేశ్వరరావు , సిఐలు, ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు

# కలెక్టరేట్‌లో సాయంత్రం వరకు కొనసాగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక

ఏలూరు,మేజర్ న్యూస్ : ఏలూరు కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక సోమవారం సాయంత్రం వరకు కొనసాగింది. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా ప్రజలు తమ సమస్యలకు పరిష్కారం పొందుతున్నారు. సోమవారం ఉదయం నుండి మధ్యాహ్నం వరకు కలెక్టరేట్‌లోని గోదావరి సమావేశపు హాలులో జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి మరియు వివిధ శాఖల అధికారులు ప్రజల నుండి విజ్ఞప్తులను స్వీకరించారు. అనంతరం సాయంత్రం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్ వద్ద తనని కలిసి విజ్ఞప్తులను అందించిన ప్రజల నుండి కూడా వినతులు స్వీకరించి, వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులను కలెక్టర్ వెట్రిసెల్వి ఆదేశించారు.

ఈ సందర్భంగా జిల్లాలోని పలు అంగన్వాడీ కేంద్రాలలో వివిధ పోస్టులకు సంబం ధించి ఖాళీలు భర్తీ చేయాలనీ అంగన్వాడీ వర్కర్స్ మరియు హెల్పర్స్ యూనియన్ ఏలూరు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జిల్లా కలెక్టర్ కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. కొయ్యలగూడెం మండలం బోడిగూడెంనకు చెందిన మెట్టు జయశ్రీ తన భూమికి సంబంధించి సమస్యను పరిష్కరించవలసిందిగా కోరగా



దరఖాస్తును పరిశీలించి చర్యలు తీసుకోవాలని జంగారెడ్డిగూడెం ఆర్డీఓని కలెక్టర్ వెట్రిసెల్వి ఆదేశించారు. వీరితోపాటు పలువురు ప్రజలు తమ సమస్యలపై కలెక్టర్ వెట్రిసెల్వి కి వినతి పత్రాలు సమర్పించారు.

# నూజివీడు పట్టణ బిజెపి అధ్యక్షురాలుగా మల్లెపూడి నాగరాణి



**నూజివీడు,మేజర్‌న్యూస్ :**నూజివీడు పట్టణ బిజెపి అధ్యక్షురాలుగా బాపునగర్‌కు చెందిన మల్లెపూడి నాగరాణి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సోమవారం నూజివీడులో తాజా మాజీ పట్టణ బిజెపిఅధ్యక్షుడు బోను అప్పారావు అధ్యకతన పోలింగ్ బూత్ అధ్యక్షులు, క్రియాశీలక సభ్యుల సమావేశం జరిగింది. సమావేశంలో పట్టణ అధ్యక్ష పదవికి ఎన్నికలఅధికారి కోటప్రోలు కృష్ణ ఎన్నిక నిర్వహించగా నాగరాణి ఒక్కరే నామినేషన్ వేశారు. పోటీ లేకపోవటం, హాజరైన సభ్యులందరూ ఏకగ్రీవంగా నాగరాణి అభ్యర్థిత్వాన్ని బలపర్చటంతో ఆమెను అధ్యక్షురాలుగా ఎన్నికల అధికారి కోటప్రోలు కృష్ణ అధికారికంగా ప్రకటించారు. ఈ సమావేశం లో సీనియర్ నాయకులు వై. ఎస్. దొర్రై, ఎం. రాజశేఖర్, మాటూరి రవికాంత్, మాటూరి ప్రసాద్, శివరాజు వసుంధరదేవి, మాగంటి వాసు, దద్దనాల రవికిశోర్, షేక్ అలీషా, బొలిగార్ల సతీష్,రాయపాటి జ్యోతి, కె.జ్యోతి, రెడ్డి మురళీ మోహనరావు, దోసపాటి జగదీష్ తదితరులు పాల్గొన్నారు.. తనను పట్టణ అధ్యక్షురాలుగా ఎన్నుకొన్న పార్టీ శ్రేణులకు నాగరాణి కృతజ్ఞతలు తెలిపారు.

# చిత్రలేఖనం,వక్తృత్వ పోటీలలో జాగృతి విద్యార్థుల ప్రతిభ



**కైకలూరు, మేజర్ న్యూస్,** కైకలూరు శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో వికాస తరంగిణి ఆధ్వర్యంలో నిర్వహించిన చిత్రలేఖనం,వక్తృత్వ పోటీలలో జాగృతి విద్యార్థులు ప్రతిభ చాటారు. సంక్రాంతి యొక్క విశిష్టతను తెలిపే విధంగా విద్యార్థులు వక్తృత్వ పోటీలను,శ్రీకృష్ణుడు, గోదాదేవి నమూనాలను లిఖించిన ద్వితీయ,ద్వితీయ స్థానాలను సాధించిన విద్యార్థులను ప్రిన్సిపాల్ పానెం జయకిషోర్ బాబు సోమవారం పాఠశాలలో ప్రశంసించాడు. చిత్రలేఖన పోటీలలో ఎన్ చాందిని ద్వితీయ స్థానం, నిస్సి తృతీయ స్థానాలను సాధించాడు. అలాగే వక్తృత్వ పోటీలలో దిషిత ప్రియా ద్వితీయ స్థానం, సుష్మశ్రీ తృతీయ స్థానాలను సాధించారు. అలాగే రామకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రతిభ పోటీలలో పాఠశాలకు చెందిన రహీం, విష్ణు చైతన్యాలు బహుమతులను అందుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఇలాంటి పోటీలలో విద్యార్థులు పాల్గొని తమ ప్రతిభను చాటాలని సూచించారు.

# పిఎం కేర్‌లో నమోదు చేసుకోని వారు వెంటనే ఆన్ లైన్ చేసుకోవాలి

**ఏలూరు, మేజర్ న్యూస్ :** ఏలూరు జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఇచ్చిన సూచనలు ఆధారంగా ఏలూరు జిల్లా పరిధిలో ది.11.3.2020 నుండి 5.5.2023 మధ్యకాలంలో కోవిడ్ కారణంగా తల్లిదండ్రులను కోల్పోయిన 18 సం.ల లోపు బాల బాలికలు పిఎం.కేర్. స్కీము https://pmcaresforchildren.in నందు నమోదు చేసుకోని వారు ఎవరైనా ఉన్నట్లయితే వెంటనే సదరు వెబ్ సైట్ నందు నమోదు చేసుకోవాలని జిల్లా మహిళా, శిశు సంక్షేమ సాధికారత అధికారి పి. శారద సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ స్కీము కు సంబంధించిన సంబంధిత పత్రాలతో స్థానిక ఐసిడిఎస్ ప్రాజెక్టు నందు సంప్రదించవలసిందిగాను అలాగే ఈ స్కీము నందు ఏమైనా సందేహాలు,సమాచారం కొరకు 08812-249883 ఫోన్ నెంబర్‌ని సంప్రదించవచ్చున్నారు.

# జల సంరక్షణ ప్రాజెక్ట్‌లు పూర్తికి ప్రత్యేక శ్రద్ధ : జిల్లా కలెక్టర్

**భీమవరం,మేజర్ న్యూస్ :** కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నందు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణితో జల శక్తి అభియాన్ సెంట్రల్ నోడల్ అధికారి ,అగ్రికల్చర్, ఫార్మర్స్ వెల్ఫేర్ డైరెక్టర్ డాక్టర్ జితేంద్ర సింగ్ సోమవారం సమావేశమై జిల్లాలో జలశక్తి అభియాన్ కార్యక్రమం కింద చేపట్టిన పనుల పురోగతిపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. వర్షాకాలం సీజన్ అనంతరం జల శక్తి అభియాన్ పనుల పురోగతిపై క్షేత్రస్థాయిలో పరిశీలించేందుకు సెంట్రల్ టీం డిసెంబర్ 6 నుండి 8వ తేదీ వరకు జిల్లాలో ఆకువీడు, ఉండి మండలాల్లో పర్యటించి క్షేత్రస్థాయిలో పనుల పురోగతిని పరిశీలించడం జరుగుతుంది. జె ఎస్ ఏ సెంట్రల్ నోడల్ అధికారితో పాటు సైంటిస్ట్ మౌనిక కూడా జిల్లాకు రావడం జరిగింది. తొలుత ఈ సమావేశంలో జిల్లాలో చేపట్టిన జల శక్తి అభియాన్ పనుల పురోగతిపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జె ఎస్ ఏ జిల్లా నోడల్ అధికారి,డ్వామా పిడి డాక్టర్ కే సిహెచ్ అప్పారావు వివరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ జిల్లాలో జల శక్తి అభియాన్ పనుల అమలు పర్యవేక్షణకు జిల్లా, మండల, గ్రామ స్థాయిలలో కమిటీలను వివిధ శాఖల అధికారులతో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అధికారులందరూ టీం వర్క్‌తో పనిచేయడం జరుగుచున్నదని ఈ సందర్భంగా తెలిపారు. సెంట్రల్ టీం తదుపరి పర్యటన నాటికి నూరు శాతం పనుల పురోగతికి కృషి చేస్తామన్నారు. జిల్లాలో ఎంజిఎన్ఆర్ఇజిఎస్ కింద వాటర్ కన్వర్ కన్వర్జేషన్, వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్స్‌ను సుమారు రూ. 928 లక్షల విలువ కలిగిన 8,580 పనులను చేపట్టడం జరిగిందన్నారు. జల జీవన్ మిషన్ కింద 998 పనులను సుమారు రూ. 23,304 లక్షల వ్యయంతో చేపట్టడం జరిగిందని, ఇప్పటివరకు 44 పనులను పూర్తి చేయడం ద్వారా సుమారు రూ. 8,388 లక్షలను ఖర్చు చేయడం జరిగింది అన్నారు. జలశక్తి



అభియాన్ సెంట్రల్ నోడల్ అధికారి, అగ్రికల్చర్, ఫార్మర్స్ వెల్ఫేర్ డైరెక్టర్ డాక్టర్ జితేంద్ర సింగ్ మాట్లాడుతూ జిల్లాలో జలశక్తి అభియాన్ కింద చేపట్టిన పనుల పురోగతి బాగుందని, అధికారులు టీం వర్క్ తో పని చేస్తున్నారని అభినందించారు. జె ఎస్ ఏ సెంట్రల్ నోడల్ అధికారి బృందం,జెఎస్ఏ జిల్లా నోడల్ అధికారులు, జిల్లా కమిటీ సభ్యులతో కలిసి ఆకివీడు మండలంలోని చిన్న కాపవరం, పెద్ద కాపవరం గ్రామాలలో పర్యటించి మొక్కలు నాటిన పనులను, అమురిట్ సరోవర్ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించి జరుగుచున్న పనులపట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో జెఎస్ఏ సైంటిస్ట్ మౌనిక, జె ఎస్ ఏ జిల్లా నోడల్ అధికారులు,డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ డాక్టర్ కే సిహెచ్ అప్పారావు, జిల్లా ఆర్డబ్ల్యూఎస్ అధికారి నాగేశ్వరరావు, జె ఎస్ ఏ జిల్లా కమిటీ సభ్యులు జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జెడ్ వెంకటేశ్వరరావు, సిపిఓ శ్రీనివాసరావు, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి ,జిల్లా స్థాయి కమిటీ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# హైందవ శంఖారావానికి వచ్చిన అందరికీ కృతజ్ఞతలు

**– విశ్వహిందూ పరిషత్ ప్రముఖ్ వేదుల జనార్ధన్ రావు**



**జీలుగుమిల్లి,మేజర్ న్యూస్ :** జీలుగు మిల్లి మండలం నుంచి విజయవాడలో నిర్వహించిన హైందవ శంఖారావం సభకు తరలివచ్చిన హైందవ సోదరులకు, మాతృమూర్తులకు, సహకరించిన దాతలకు, ఆర్గనైజింగ్ చేసిన లీడర్లకు పేరుపేరున ధన్యవాదాలు తెలుపుతున్నట్లు విశ్వహిందూ పరిషత్ ప్రముఖ్ వేదుల జనార్ధన రావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎవరికివారు స్వచ్ఛందంగా సొంత ఖర్చులతో హైందవ శంఖారావం సభకు తరలివచ్చి హిందువుల ఐక్యతను సాటుకున్నారని పేర్కొన్నారు. హైందవ శంఖారావం సభ నిర్వహించాలని సంకల్పించిన వ్యక్తులలో జీలుగుమిల్లి గ్రామానికి చెందిన తనికెళ్ల సత్య రవికుమార్ మొదటివారని సభ విజయవంతం చేయడంలో వారికి కృషి అమోఘమని కొనియాడారు.

తమ ప్రాంతంలోని ప్రతి హిందూ బంధువు వారి వెంట నడిచేందుకు అన్ని వేళల సిద్ధంగా ఉంటామని పేర్కొన్నారు. మరొకసారి హిందువులు అందరికీ ధన్యవాదాలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. వీరితోపాటు కోలా ధర్మరాజు, మాతంశెట్టి కిషోర్, యంద్ర చంద్రశేఖర్, కక్కిరాల మురళి, కక్కిరాల అప్పారావు, చిట్లూరి చందర్రావు, చిన్ని దుర్గారావు, బొంతు రామకృష్ణ, దారా మధు, కొత్తూరు మోహన్ రావు తదితరులు ఉన్నారు.

# సాంప్రదాయ క్రీడల పట్ల యువత ఆసక్తి





**– పోలీస్ శాఖ ఆధ్వర్యంలో టెన్నిస్ బాల్,క్రికెట్ పోటీలు**

**కైకలూరు, మేజర్ న్యూస్,** జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివ కిషోర్ డిఎస్పీ శ్రావణ్ కుమార్ ఆదేశాలపై సంక్రాంతి పండుగను పురస్కరించుకొని యువత ఆత్మవిశ్వాసంతో క్రీడల్లో రాణించాలని దేశ భవిష్యత్తు యువత చేతుల్లో ఉందని చెడు వ్యసనాలకు అలవాటు పడి భవిష్యత్తు నాశనం చేసుకోవద్దని, సాంప్రదాయ క్రీడలకు పట్ల యువతను ప్రేరేపించే విధముగా కైకలూరు వైవీఎన్నార్ ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో కైకలూరు టౌన్ పోలీసులు క్రీడా పోటీలు నిర్వహించారు.

టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ పోటీలను పోలీస్ అధికారుల ఆధ్వర్యంలో ప్రారంభించిన ఎమ్మెల్సీ జయ మంగళ వెంకటరమణ, మాజీ ఎమ్మెల్సీ కమ్మిలి విటల్ రావు. టౌన్ సర్కిల్ సిఐ పి. కృష్ణ, రూరల్ సర్కిల్ సిఐ వి.రవికుమార్,టౌన్ ఎస్ఐ వెంకట్ కుమార్, పూల రామచంద్రరావు, కొల్లి వరప్రసాద్,బికేమ్ నాని,పిజెఎస్ మాల్యాద్రి ఈ క్రికెట్ పోటీలను సోమ వారం ప్రారంభించారు. జయమంగళ వెంకటరమణ ,కమ్మిలి విఠల్ రావు టౌన్ పోలీస్ స్టేషన్‌లో సిఐలు, ఎస్ఐ వెంకట్ కుమార్ బ్యాటింగ్, బౌలింగ్ చేసి క్రీడాకారులను ఉత్సాహపరిచారు. సంక్రాంతి పండుగ నేపథ్యంలో గ్రామీణ ప్రాంతాల్లో యువత కోడి పందేలు,పేకాట వంటి వ్యసనాలకు వైపు వెళ్లకుండా ఉండేందుకు పోలీసుల ఆధ్వర్యంలో ఈ క్రికెట్ పోటీలు నిర్వహించడం అభినందనీయమని పలువురు ముఖ్య అతిథులు కొనియాడారు. కార్యక్రమంలో డిగ్రీ కాలేజీ ప్రిన్సిపల్ శ్రీలత,టిడిపి నాయకులు ఎండి జానీ, టౌన్ పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# నిరుపేదల పెన్నిధి - సీఎం సహాయ నిధి

**– చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే డా.కామినేని శ్రీనివాస్**





**కైకలూరు,మేజర్ న్యూస్,** ఈరోజు కైకలూరు ట్రావెల్స్ బంగ్లా వద్ద శాసనసభ్యులు డా.కామినేని శ్రీనివాస్ వైద్యం నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన చెక్కులను లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా. పార్టీ సభ్యత్వం పొందిన ప్రతి ఒక్కరికి ఎన్నో ప్రయోజనాలు సమకూరుతాయని భవిష్యత్తులో స్థానిక సంస్థల ఎన్నికలు నీటి సంఘం లు సొసైటీలు తదితర పోటీల్లో నిలిచేవారు క్రియాశీలక సభ్యత్వాలు తీసుకోవాలని సూచించారు. ప్రమాద భీమాకు ఐదు లక్షలు, సహజ మరణానికి మట్టి ఖర్చులు ఇతర ప్రయోజనాలను వివరించారు. మండవల్లి మండలం భైరవపట్నం గ్రామస్థులు సామోజీ నాగలక్ష్మి కి రూ. 2,68,780 రూపాయలు మండవల్లి పోతర్లంక దురకి రూ. 1,49,815 పాలేటిరాజుకి రూ. 1,98,421 ముదినేపల్లి మండలం చిన్న కామనపూడి గ్రామం ఆల నాగరాజుకి రూ. 57,231కలిదిండి మండలం కోరుకొల్లు గ్రామస్థులు చెన్నంశెట్టి విజయలక్ష్మి కి రూ. 44,105 కాళ్లపాలెం గ్రామం మేడెం గణపతికి రూ. 1,20,583 కలిదిండి గ్రామం వడపు విజయలక్ష్మికి రూ. 40వేలు మట్టగుంట గ్రామం కొక్కిలిగడ్డ నాగపుష్పకి రూ. 18వేలుమట్టగుంట గ్రామం తిరుమలశెట్టి నాగరాజుకి రూ. 27,493 మూలలంక గ్రామం వాసంశెట్టి సింహాచలంకి రూ. 91,531 కైకలూరు మండలం వేమవరప్పాడు గ్రామం నాగనబోయిన నాగవరలక్ష్మికి రూ. 39,729 రూపాయల చెక్కులను అందించారు.

# సమస్యల పరిష్కారంలో అలసత్వం వహించవద్దు : ఆర్డీవో దాసిరాజు



**నర్సాపురం, మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ప్రజా సమస్యల పరిష్కార వేదికకు వస్తున్న ఫిర్యాదులను త్వరితగతిన పూర్తి చేసేందుకు అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని ఆర్డీవో దాసిరాజు ఆదేశించారు. సోమవారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ డివిజన్లోని అనేక గ్రామాలు, పట్టణాల నుండి వివిధ సమస్యలపై, అధికారులపై నమ్మకంతో మన దగ్గరకు ప్రజలు వస్తున్నారని వారి సమస్యలు పరిష్కరించవలసిన బాధ్యత అందరిపై ఉన్నదన్నారు. వచ్చిన దరఖాస్తులను తొందరగా లోతైన దర్యాప్తు చేసి పరిష్కారం చూపాలన్నారు. 29 అర్జీలను ఆర్డీవో దాసిరాజు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు చెందిన డివిజన్ స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# అంధుల ఆశాజ్యోతి లూయిస్ బ్రెయిలీ



**పోడూరు,మేజర్ న్యూస్:** అంధుల కొరకు 6 చుక్కలతో ప్రత్యేక లిపిని రూపొందించి వారి జీవితాల్లో వెలుగులు నింపిన లూయిస్ బ్రెయిలీ వర్ధంతిని మం.ప.ప్రా. పాఠశాల చింతలగరువు నందు ప్రధానోపాధ్యాయులు కొల్లాబత్తుల సూర్య కుమార్ అధ్యక్షతన ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా సూర్య కుమార్ సేకరించిన బ్రెయిలీ స్మారక రెండు రూపాయల నాణెములను సోమవారం పాఠశాలలో ప్రదర్శించారు. స్మారక నాణెములను విద్యార్థులు , తల్లిదండ్రులు తిలకించి,లూయిస్ బ్రెయిలీకి నివాళులర్పించారు.

# అర్జీలు నిర్ణీత గడువులోగా పరిష్కరించాలి





## – పిజిఆర్ఎస్‌లో అందిన అర్జీలు 276 : జిల్లా కలెక్టర్

**ఏలూరు,మేజర్ న్యూస్:** పిజిఆర్ఎస్(ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ) ద్వారా అందిన అర్జీలను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ కార్యాలయం గోదావరి సమావేశ మందిరంలో జరిగిన జిల్లాస్థాయి పిజిఆర్ఎస్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి,జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి, డిఆర్వో వి.విశ్వేశ్వరరావు,ఆర్డివో అచ్యుత అంబరీష్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కె.భాస్కర్‌లతో కలిసి అర్జీలు స్వీకరించారు.సోమవారం నిర్వహించిన పిజిఆర్ఎస్ కార్యక్రమంలో 276 అర్జీలు స్వీకరించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. జిల్లా శాఖాధికారులు వారి శాఖలకు సంబంధించిన అర్జీలను క్షుణంగా పరిశీలించి తమ సిబ్బందితో నిర్ణీత గడువులోగా త్వరితగతిన పరిష్కరించేలా చర్యలుతీసుకోవాలని తెలిపారు.

– అందిన అర్జీలలో కొన్ని –ఏలూరుకు చెందిన పాల వెంకటరమణ దివ్యాంగుల పెన్షన్ ఆరు వేలు నుంచి 15 వేలకు పెంచాలని కలెక్టర్ కు అర్జీ అందజేశారు. మండవల్లి మండలం కొవ్వూరుకు చెందిన గుడివాడ ఇందిర తన అనుమతి లేకుండా తన భూమిని చెరువుగా మార్చిన వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయుమని అర్జీ అందజేశారు. ముసునూరు మండలం వేల్పుచర్ల గ్రామానికి చెందిన గరికిముక్కు భవాని ప్రభుత్వ కాలేజిలో బిఎస్సీ నర్సింగ్ సీటు ఇప్పించమని కోరుతూ అర్జీ అందజేశారు.కొయ్యలగూడెం మండలం సీతంపేట గ్రామానికి చెందిన కూసిమంచి చంద్రరావు సర్వే నెంబరులోని 0.34 సెంట్ల భూమిని తన పేరున ఆన్ లైన్ చేయవలసిందిగా కోరుతూ అర్జీ అందజేశారు. ఆగిరిపల్లి మండలం ఈదులగూడెం గ్రామానికి చెందిన కుప్పా వెంకట్రావు తన వ్యాపార స్థలం ప్రక్కన పెంటకుప్పవేసి పరిసర ప్రాంతాలవారికి దుర్వాసన వచ్చిఅసౌకర్యంగా ఉందని పెంటకుప్పను తొలగించాలని అర్జీ అందజేశారు. కార్యక్రమంలో వివిధశాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సబ్ జైల్ సందర్శించిన న్యాయమూర్తి విజయ దుర్గ



**నర్సాపురం,మేజర్‌న్యూస్:** ఉమ్మడి జిల్లాల న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు 10వ అధనపు జిల్లా న్యాయ మూర్తి పి.విజయ దుర్గ సోమవారం ఉప కారాగారాన్ని సందర్శించారు. జైల్ ముద్దాయిలకు సంభందిత పోలీస్ వారి నుండి తదుపరి వాయిదాలు తెలుస్తున్నది లేనిదీ,ఉచిత న్యాయ సలహాదారులు పనితీరును, ప్రిజన్ లీగల్ ఎయిడ్ క్లినిక్ సభ్యుల పనితీరును సబ్ జైల్ అధికారిని అడిగి తెలుసుకున్నారు. నిందితుల కేసు వివరాలు, వారికి అందిస్తున్న ఆహార పదార్థాలు, మంచినీటి సౌకర్యాలు, అనారోగ్యంగా ఉన్న వారికి అందించే వైద్య సదుపాయాలు తదితర విషయాలను ముద్దాయిలకు ఉచిత న్యాయ సలహాదారులు జైల్ ముద్దాయిలకు అందించే న్యాయ సహాయం పై ఆరా తీశారు. జైల్ ప్రాంగణంలో ఉన్న ఉచిత న్యాయ సహాయ కేంద్రాన్ని అవసరమైన వారు ఉపయోగించుకోవాలని జైల్ ముద్దాయిలకు నియమించబడిన ఉచిత న్యాయ సలహాదారులందరూ భాద్యతగా పని చేయాలని ఈ సందర్భంగా మాట్లాడారు. వంటశాల, స్టోర్‌రూంను, తనిఖీ చేశారు. ఉప కారాగారం పర్యవేక్షణా ధికారి టి.అప్పారావు, జైల్ సిబ్బంది, లీగల్ ఎయిడ్ కౌన్సిల్స్ వెంకటేశ్వరరావు, కె.చిట్టి పద్మజ పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్‌ను కలిసిన జిల్లా అటవీశాఖ అధికారి శ్రీశుభమ్




**ఏలూరు,మేజర్‌న్యూస్:** ఏలూరు జిల్లాకు జిల్లా అటవీశాఖ అధికారిగా శ్రీశుభమ్ బాధ్యతలు చేపట్టిన సందర్భంగా సోమవారం జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్విని మర్యాద పూర్వకంగా కలిసి పూలమొక్కను అందజేశారు.

ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి శ్రీశుభమ్‌కు అభినందనలు తెలిపారు. అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు సబ్ డివిజన్ నుండి బదిలీపై ఏలూరు జిల్లా అటవీశాఖ అధికారిగా బాధ్యతలు చేపట్టారు.

# 7 నుంచి ఏపీఈఆర్సీ ప్రజాభిప్రాయ సేకరణ



**భీమవరం,మేజర్‌న్యూస్:** రఘునాథబాబు, సూపరింటెండింగ్ ఇంజనీర్, ఆపరేషన్ సర్కిల్, పశ్చిమగోదావరి జిల్లా 2025–26 ఆర్థిక సంవత్స రానికి అమలు చేయనున్న విద్యుత్ చార్జీల(టారిఫ్) ప్రతిపాదనలపై జనవరి 7,8,10 తేదీల్లో ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి (ఏపీఈఆర్సీ)వారు ప్రజాభిప్రాయ సేకరణకార్యక్రమాన్ని నిర్వహించను న్నట్లుఏపీ ఈపీడిసిఎల్, సూపరింటెండింగ్ ఇంజనీర్ ఎ.రఘునాథబాబు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మూడు విద్యుత్ పంపిణీ సంస్థలు ఏపీఈ ఆర్సీకి సమర్పించిన వార్షిక ఆదాయ అవసరాల నివేదిక (ఎఆర్ఆర్)పై 7,8 తేదీల్లో విజయవాడ బృందావన్ కాలనీలోని 'ఏ' కన్వెన్షన్ సెంటర్ నుంచి, 10వ తేదీన కర్నూలు ఏపీఈఆర్సీ కార్యాల యంలో ప్రతీ రోజు ఉదయం 10.30 గంటల నుంచి ఒంటిగంట వరకు నేరుగానూ, రెండు గంటల నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జరగనున్న ప్రజాభిప్రాయ సేకరణలో వినియోగదారులు, అభ్యంతరదారులు తమ అభిప్రాయాలను వెల్లడించవచ్చని తెలిపారు. ఏపీఈ ఆర్సీ చైర్మన్ (ఇన్‌ఛార్జ్) ఠాకూర్ రామసింగ్ ఆధ్వర్యంలో జరిగే ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమంలో అభిప్రాయాలు చెప్పదలుచుకున్నవారు తమ సమీప విద్యుత్ ఆపరేషన్ సర్కిల్ కార్యాలయం(ఎస్ఈ ఆఫీస్)భీమవరం లేదా డివిజన్ కార్యాలయం(ఈఈ ఆఫీస్) నరసాపురం లేదా తాడేపల్లిగూడెం (ఈఈఆఫీస్ )ద్వారా పాల్గొని తమ అభిప్రాయాలు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తెలియజేయగలరు.

## విద్యార్థులకు దుస్తులు,పుస్తకాలు పంపిణీ చేసిన విప్ నాయకర్



**నరసాపురం రూరల్, మేజర్ న్యూస్:** పెదమైనవానిలంకలో దాత దేవేందర్ రావు ఆర్థిక సహాయంతో మండల పరిషత్ ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో సోమవారం విద్యార్థులకు ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్ బుక్స్,పెన్నుు,బట్టలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు,తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో సమావేశమయ్యారు. పాఠశాలలో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ లు పి పుష్పరాజ్యం, జాన్ ప్రభాకర్,మైలా శివకుమార్, మైలా వసంతరావు,ఒడుగు ఏసుబాబు,బల్ల హనుమంతు, కడలి పద్మారావు,పొన్నమండ ముత్యాల రాజు,గుబ్బల మారాజు,సంగారపు జానీ,పొన్నమండ సీతారామరాజు, మైలా పాండు,మైలా కామరాజు,మైలా కుమారస్వామి,వటిప్రోలు సతీష్,బల్ల బాబి,బల్ల శ్రీను, చామకూర్ సుబ్రహ్మణ్యం,మైల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ కులాల జాబితాలో పేర్లను పరిశీలించుకోవాలి

### – టిడిపి రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు జాలా బాలాజీ



**ఏలూరు,మేజర్ న్యూస్:** గ్రామ సచివాలయాల్లో పెట్టిన షెడ్యూల్డ్ కులాల జాబితాలోని పేర్లను టిడిపి రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు జాలా బాలాజీ పరిశీలించారు. ఈ మేరకు సోమవారం 3వ డివిజన్ గ్రామ సచివాలయంలో పెట్టిన షెడ్యూల్డ్ కులాల జాబితాను పరిశీలించి విఆర్వోల నుండి వివరాలను అడిగి తెలుసుకుని షెడ్యూల్డ్ కులాల జాబితాలో లోపాలను గుర్తిస్తే ఆ లోపాలను సదరు వ్యక్తికి తెలియచేసి లోపాలను సవరించాలని విర్వోలతో మాట్లాడారు. షెడ్యూల్డ్ కులాలకు సంబంధించిన ప్రజలందరూ గ్రామ సచివాలయాల్లో వారి పేర్ల జాబితా సక్రమంగా వుందో లేదో మంగళవారంలోపు పరిశీలించుకుని లోపాలు ఉంటే విఆర్వో ల ద్వారా లోపాలను సవరించుకోవాలని ఈ సందర్భంగా జాలా బాలాజీ తెలియచేసారు.

# చిన్నారిని ఆశీర్వదించిన వైసిపి నేత గుడాల గోపి



**యలమంచిలి ,మేజర్ న్యూస్ :** మండలంలో వై.వి లంక గ్రామం దిడ్ల వారి మెదటి పుట్టినరోజు వేడుకలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించిన పాలకొల్లు నియోజకవర్గ ఇంచార్జి గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) మాజీ డీసీఎంఎస్ చెర్మన్ యడ్ల తాతాజీ ఈ కార్యక్రమంలో వినుకొండ రవి ,ఉచ్చుల స్టాలిన్ బాబు ,కుక్కల బాలచంద్ర,కళ్యాణం గంగాధర్ ,ఏనుగువానిలంక అధ్యక్షుడు కొండా బాబు ,ఉల్లంపర్తి జూన్,జోగాడ ఉమామహేశ్వరావు ,.పాలపర్తి కృపానాద్ , పోలుకొండ వెంకటేశ్వరావు ,మందా హరి కుమార్ , సిర్రా నాగరాజు, విపర్తి నవీన్ ,పాలపర్తి సందీప్ , తదితరులు పాల్గొన్నారు.

# ఆప్కాబ్ ఛైర్మన్‌గా గన్ని వీరాంజనేయులు : శుభాకాంక్షలు తెలిపిన టిడిపి నాయకులు



జీలుగుమిల్లి,మేజర్‌న్యూస్ : ఆప్కాబ్ చైర్మన్ పదవికి గన్ని వీరాంజనేయులు అర్హులని పార్టీవారికి సమ్మచిత స్థానం కల్పించిందని జీలుగుమిల్లి మండలం తెలుగుదేశం పార్టీ జిల్లా నాయకులు ఉండవల్లి సోమ సుందరం,పార్టీ మండల అధ్యక్షులు సుంకుపల్లి సాయి కృష్ణ పేర్కొన్నారు. సోమవారం టిడిపి నాయకులు మాట్లాడుతూ మాజీ శాసనసభ్యులు గన్ని వీరాంజనేయులు పార్టీకి ఎనలేని సేవలు అందించారని గుర్తు చేశారు. పార్టీ నిబంధనల మేరకు ఎమ్మెల్యే టికెట్ ను తృణప్రాయంగా వదులుకున్న నాయకులని గుర్తు చేశారు.

నిబద్ధత కలిగిన నాయకులలో గన్ని వీరాంజనేయులు ముందుంటారని నాయకులను కార్యకర్తలను సోదర భావంతో చూసే వీరాంజనేయులుకు ఆప్కాబ్ చైర్మన్ పదవి ఇవ్వడం నాయకులకు సంతోషం కలిగించిందని అన్నారు. రానున్న రోజుల్లో మరెన్నో ఉన్నత పదవులు పొందాలని వారు ఆకాంక్షించారు. వీరితోపాటు నాయకులు గద్దె సుబ్రహ్మణ్యం, గూడపాటి అరుణ్ కుమార్,పైడిమాల కృష్ణ, నూపా వెంకటేశ్వరరావు,పీతల వెంకటేశ్వరరావు, ఆకిరెడ్డి ప్రసాద్, గారపాటి శ్రీనివాస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీజేపీ కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలి



ఇరగవరం మేజర్ న్యూస్ : బీజేపీ కార్యకర్తలు సమన్వయంతో పనిచేయడం వలన పార్టీ బలోపేతం అవుతుందని భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు నార్ని తాతాజీ అన్నారు. సోమవారం మండలంలో జరిగిన బీజేపీ నూతన కమిటీ ఎన్నికల సమావేశంలో మాట్లాడారు. రాబోయే ఎన్నికల్లో విజయం సాధించాలంటే స్థానిక కార్యకర్తల బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. 2029 ఎన్నికల్లో బీజేపీ దే అధికారమని అన్నారు. మండలస్థాయి నాయకులు ప్రజలతో మమేకమై పార్టీ అభివృద్ధి కి తోడ్పాడాలని కోరారు.అనంతరం మండల బీజేపీ అధ్యక్షులు గా కాట్నం పరిపూర్ణంని ఎన్నుకున్నట్లు తెలిపారు. త్వరలో మండల కమిటీ సభ్యులను నియమించనున్నట్లు చెప్పారు.కార్యక్రమంలో అసంబ్లీ కన్వీనర్ ఐ.శ్రీదేవివర్మ, బీజేపీ మండల జనరల్ సెక్రటరీ శీలబోయిన శ్రీనివాసులు, కడలి విజయ్ బాబు తదితర్లు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలు జాప్యం లేకుండా పరిష్కరించాలి : డిఆర్ఓ వెంకటేశ్వర్లు



భీమవరం,మేజర్ న్యూస్: సోమవారం స్థానిక కలెక్టరేట్‌లోని పి జి ఆర్ ఎస్ సమావేశం మందిరం నందు జిల్లా రెవెన్యూ అధికారి ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించి, అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మొగిలి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పిజిఆర్ఎస్ అర్జీల పరిష్కారం పై అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి పనిచేయాలన్నారు. ప్రతి అర్జీకి సరైన సమాధానం ఇస్తూ పరిష్కరించాలని ప్రతి అర్జీని ఆడిటింగ్ చేయడం జరుగుతుందన్నారు. ప్రజల నుండి అందే ప్రతి అర్జీని త్వరితగతిన పరిష్కరించాలని అర్జీ పరిష్కారంలో క్షేత్రస్థాయిలో అధికారులు సిబ్బందితో సమన్వయం చేసుకొని చక్కని సమాధానం ఇవ్వాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అందిన అర్జీలు పరిష్కార ప్రగతిని ప్రతివారం సమీక్షించడం జరుగుతుందని అన్నారు. రీ ఓపెనింగ్ అయినట్లయితే వాటికి గల కారణాలను వివరించాలన్నారు. వివిధ సమస్యలపై జిల్లాలోని పలు ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి 142 పిటీషన్లను స్వీకరించుమన్నారు. ప్రజల నుండి స్వీకరించిన అర్జీలను నిర్దిష్ట గడువు లోగా పరిశీలించి పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులను డిఆర్ఓ మొగిలి వెంకటేశ్వర్లు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లైస్ జిల్లా మేనేజర్ టి.శివరామ ప్రసాద్, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఇంటికి ఉపాధి హామీ కార్డు

– నూజివీడు మండలం ఎంపీడీవోకి గ్రామస్తులు కృతజ్ఞతలు



నూజివీడు,మేజర్ న్యూస్: మహిళా పోలీసులు,వెల్ఫేర్ అసిస్టెంట్లకు నూజివీడు మండలం మీర్జాపురంలో 50 మందికి డ్యూటీ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. మీర్జాపురం గ్రామంలో మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం నందు మీర్జాపురం గ్రామంలో చాలా అవకతవకలు జరిగాయి అని గుర్తించడం జరిగింది. దీని పైన ఇకపై ఎటువంటి అవకతవకలు జరగకుండా క్రమశిక్షణ చర్యలో భాగంగా ప్రతి ఇంటికి ఉపాధి హామీ కార్డు ఉంటే ఎటువంటి అవకతవకలకు ఆస్కారం ఉండదని నూజివీడు మండల ఎంపీడీవో మీర్జాపురం గ్రామంలో ప్రతి ఒక్క ఇంటికి ఉపాధి హామీ కార్డు పంపించవలసిందిగా ఆదేశిస్తూ నూజివీడు మండలంలోని మహిళా పోలీసులు,వెల్ఫేర్ అసిస్టెంట్లకు మీర్జాపురంలో 50మందికి డ్యూటీ వేశారు.

ఈ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని మీర్జాపురం గ్రామ సర్పంచ్ గోళ్ళ పద్మ గ్రామ పెద్దల సమక్షంలో ప్రారంభించడం జరిగింది. దీనివల్ల భవిష్యత్తులో ఎప్పుడు కూడా ఎవరి పనికి తగ్గ వేతనం వాళ్ళ అకౌంట్లో డైరెక్ట్‌గా పడటం కోసం,ఎటువంటి అవకతవకలకు ఆస్కారం లేకుండా జరుగుతుంది ఇటువంటి మంచి విషయాన్ని చేసినా నూజివీడు ఎంపీడీవోకి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నారు.

# హాస్టల్‌ను తనిఖీ చేసిన ఆర్డీవో రాజు



నరసాపురం, మేజర్ న్యూస్ : స్థానికరాయపేట బీసీ సంక్షేమ బాలుర వసతి గృహాన్ని ఆర్డీవో దాసి రాజు సోమవారం రాత్రి ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు నోటు పుస్తకాలను అందజేశారు.వసతి గృహంలో సమస్యలను,ప్రభుత్వ మెనూ ప్రకారం ఆహార పదార్థాలు అందుతు న్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. నేనుకూడా ఒకప్పటి హాస్టల్ విద్యార్థిని అని,హాస్టల్‌లో ఎటువంటి సమస్యలు, ఇబ్బందులు వస్తాయో గుర్తుచేసుకుంటూ,జూనియర్ విద్యార్థులను సీనియర్ విద్యార్థులు ర్యాగింగ్ చేయకూడదని, విద్యాబుద్ధులు నేర్చుకుని ఉన్నత స్థాయికి చేరుకోవాలని, తద్వారా తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. విద్యార్థులు ఏమైనా ఇబ్బందులు కలిగితే పక్కనే ఉన్న తమ సబ్ కలెక్టర్ బంగ్లాకు వచ్చి చెప్పుకోవచ్చు అని మీకు 24 గంటలు అందుబాటులో ఉంటానని అన్నారు. కొద్దిసేపు విద్యార్థులతో ఆర్డీవో రాజు ముచ్చటించారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

# రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

ఇరగవరం,మేజర్ న్యూస్ : రోడ్డు ప్రమాదంలో ఒక యువకుడు మృతి చెందినట్లు ఇరగవరం సబ్ ఇన్స్పెక్టర్ జనా సతీష్ తెలిపారు.

కాకు ఇల్లిందలపర్రు గ్రామానికి చెందిన మొరం హరీష్ (24),అతని స్నేహితుడు అరిమిల్లి అదిదర్మారావు బైక్‌పై వెళ్తుండగా ఏలేటిపాడు సచివాలయం వద్ద బైక్ అదుపు తప్పడంతో వెనకాల కూర్చున్న హరీష్ కి తీవ్ర గాయాలవడంతో తణుకు ప్రవేట్ ఆసుపత్రికి తరలించగా మెరుగైన చికిత్స కోసం ఏలూరుకు తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందినట్లు చెప్పారు. కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు యస్ఐ తెలిపారు.

# ఘనంగా ఎన్‌డిఎ కూటమి నేత దుర్గా ప్రసాద్ జన్మదిన వేడుకలు



కైకలూరు,మేజర్‌న్యూస్ : కైకలూరు నియోజకవర్గం ఎన్డీఏ కూటమి నాయకులు చేపరాల దుర్గాప్రసాద్ పుట్టినరోజు సందర్భంగా రాష్ట్ర మాల మహానాడు,అనుబంధ సంఘాల అధ్యక్షులు డాక్టర్ సేవా నాగజగన్ బాబురావు, అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ సభ్యులు అంబేద్కర్ యూత్ కమిటీ, కైకలూరు నియోజకవర్గం దళిత సంఘాల నాయకులు ప్రసాద్ ని కలిసి శుభాకాంక్షలు తెలియజేసినారు.ఈసందర్భంగా బాబురావు మాట్లాడుతూ ప్రసాద్ నిండు నూరేళ్ల ఆయు రారోగ్యాలతో ఉండాలని కులమత భేదం రాజకీయ పార్టీల భేదం కాని లేకుండా ఏ పార్టీ మనిషి వెళ్ళినా ఏ కుల నాయకుడు వెళ్లిన పిలిచి కూర్చోబెట్టి ఆ మనిషికి కావలసిన అవసరతను తీర్చే వ్యక్తి ప్రసాద్ అని బాబురావు అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు జక్కుల విజయకుమార్, లేళ్ల ప్రసాద్ ,సోమల వెంకటేశ్వరరావు, మెదపాటి జగదీష్ బాబు, పలుకుర్తి నరసింహారావు, మట్ట మోహన్ కుమార్, కైకలూరు నియోజకవర్గం దళిత సంఘం నాయకులు పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసినారు.

# నైపుణ్య శిక్షణకు దరఖాస్తులు చేసుకోవాలి : కమిషనర్ అంజయ్య




నరసాపురం,మేజర్‌న్యూస్ : పురపాలక సంఘం నందు మెప్మా ఆధ్వర్యంలో సర్వీస్ ప్రొవైడర్స్ నమోదు కార్యక్రమం ఫేస్ -1 మేళా సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమం ను కమీషనర్ ప్రారంభించినారు. 'హోమ్ ట్రై యాంగిల్ "సంస్థ ద్వారా వివిధ రంగాలలో అనుభవము కలిగిన వృత్తి దారులకు నైపుణ్యభివృద్ధి శిక్షణకు అర్హులు అయిన వారు దరఖాస్తు చేసుకోవాలని ఆయన అన్నారు. ఈసందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ పురపాలక సంఘ పరిధిలో ప్లంబర్లు,కార్పెంటర్స్, ఎలక్ట్రీషియన్, ఏసీ, వాషింగ్ మిషన్, టీవీ, గ్రీజర్, మెకానిక్స్, బ్యూటిషన్లకు (పురుషులు, స్త్రీలు) సంబంధించిన రంగలో ఉన్నా సర్వీసు ప్రొవైడర్స్‌ని గుర్తించి. పొదుపు సంఘాల సహకారంతో వారి వివరాలు సేకరించడం జరుగుతుంది అన్నారు.వీరికి ఇంటర్వ్యూలు నిర్వ హించి ఎంపికైన వారికి సంభందిత రంగలో నైపుణ్యభివృద్ధి శిక్షణ ఇస్తారు అన్నారు. ఈ సర్వీసు ప్రొవైడర్స్ వివరములు ఫోన్ నెంబర్ చిరునామాతో సహ యప్ నందు ఉంచుతారని కమిషనర్ తెలిపారు.

వీరికి గుర్తింపు కార్డు,సర్టిఫికెట్, యూనిఫార్మ్ కూడా ఇస్తారని,వినియో గదారులతో ఎలా నడుచుకోవాలో శిక్షణ లో తెలియజేయుట జరుగుతుందని అన్నారు.ఈ సర్వీస్ ప్రొవైడర్లను ఈనెల 10 లోపు సంభందిత మెప్మా కార్యాలయంలో నమోదు చేయుట జరుగుతుందని,ఆశక్తి గలవారు నమోదు కొరకు రేషన్ కార్డ్, ఆధార్ కార్డు, బ్యాంకు పాస్ బుక్, పాన్ కార్డు జిరాక్స్ కాపీలతో మెప్మా కార్యాలయంలో సంప్రదిం చాలన్నారు.ఈ కార్యక్రమంలో మెప్మా సి యం యం మోహన్, సి ఓ సత్యనారాయణ, దేవి, ఆర్పీ లు పాల్గొన్నారు.